ఆంధ్రప్రభ
కళాసాహిత్యవిజ్ఞానవేదిక

# వర్ణనకు, విశ్లేషణకు అతీతుడు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా

అనుభవైక వేద్యములు, వర్ణనాతీతములు అయిన విషయాలు, సంఘటనలు ఈ ప్రపంచంలో చాల మందికి తరచుగా తటస్థపడుతూ వుంటాయి అట్టి అనుభవం పొందని వారికి వాటిని వివరించడం, లేదా వర్ణించడం సాధ్యం కాదు శ్రీ సత్యసాయిబాబాతో ముఖాముఖి పరిచయం ఎంత కొద్దిసేపైనప్పటికీ అటువంటి అనుభవమే ఆ అనుభవం పొందిన తర్వాత దానిని వర్ణించడానికి తమ వద్ద మాటలు లేవని నానంటి వారు ఎంతోమంది తెలుపుకున్నారు.

ఆయన భుజించేది పిక్కెలి కొంచెం. అయినా, ఆయన ఎంతో శారీరక శక్తిని, మానసిక అద్భుతత్వాలను ప్రదర్శించడం చూస్తే 'అనంభవం' అనిపిస్తుంది ప్రతిరోజూ ఆయన ఎడతెరిపి లేకుండా రకరకాల వ్యక్తులతో ముచ్చటిస్తూ వుంటారు ఎన్నో హృదయ విదారక గాథలు వింటూ వుంటారు అయినా, ఆయన వసివాడక నిర్మలంగా, స్థిమితంగా, ప్రశాంతంగా, వుంటారు సుఖదుఃఖాలను, సంతాప సంతోషాలను, మంచి చెడులను, ఒకే వైఖరితో ఎదుర్కొనే రుషినత్తములస్థితప్రజ్ఞుడు ఆయనతో కనిపిస్తుంది మామూలుగా మన మెరిగిన ప్రమాణాల ప్రకారం ఆయన బడి చదువు చెప్పుకో దగినదేమీ కాదు. అయినా, ఆయన వాణిజ్య వేత్తలతో, శాస్త్రజ్ఞానికులతో, తత్త్వవేత్తలతో, న్యాయవాదులతో, వివిధ రంగాలలోని పండితులతో కూలంకషమైన పరిజ్ఞానంతో సంభాషిస్తారు. ఆ యా విషయాలలో ఆశ్చర్యకరమైన గ్రహణ శక్తిని కనబరుస్తారు. మత గ్రంథాలను, లేక వేదవేదాంగాలను ఆయన ఎన్నడూ పఠించలేదు. అయినా చాలా తరచుగా వాటిలోని భాగాలను విస్తారంగా, తు చ. తప్పకుండా ఉదహరిస్తూ వుంటారు. ఆయన ఇంగ్లీషు భాషను ఎప్పుడూ అధ్యయనం చేయలేదు అయినా, కావాలనుకున్నప్పుడు తన భక్తులకోసం నిర్దుష్టమైన ఇంగ్లీషులో సందేశాలు వ్రాస్తూ వుంటారు సాహిత్య రచనలుగా గాని, గంభీర ఆధ్యాత్మిక భావాలు వ్యక్తీకరణకు సాధనాలుగా గాని, అంత కంటే బాగా వ్రాయడం అసాధ్య మని అనిపించేవిధంగావుంటాయిఅని ఈవ్యాస రచయిత బాబా ప్రవచనాలను ఇంగ్లీషులోకి తర్జుమాచేసే టప్పుడు నరియైన పదాలకోసం తడుముకుటూ వుండగా, బాబా జోక్యం చేసుకుని సరియైన పదాన్నో, సముచితమైన వాక్యాన్నో అందించి, ఆదుకొని, ఆశ్చర్య పరిచిన సందర్భాలు అనేకం.

అందుకే బాబాజ్ఞానం మామూలుగా మనందరివలె సంవత్సరాల తరబడి అధ్యయనం చేసి సంపాదించుకున్నది కాదని ఎవరికైనా అనిపిస్తుంది ఆయన జన్మించటమే జ్ఞానిగా జన్మించినట్లు కనిపిస్తారు. అలాగే, వాణిజ్యం మొదలుకొని అధ్యాత్మికత వరకూ విభిన్న విషయాలపై తన ఉపదేశం కోసం అనుగ్రహం కోసం, వచ్చేవారికి కర్తవ్యోపదేశం చేసేటప్పుడు కూడా నిస్సందేహంగా ఆయన ఒక జ్ఞానమూర్తిగా భాసిస్తారు ఆయన వద్దకు వచ్చే వారిలో చాలామంది మామూలు, సామాన్యులు, కలవారు, లేనివారు, ఆస్తికులు, నాస్తికులు, స్వస్థులు, అస్వస్థులు, పిన్నలు, పెద్దలు, దిగ్భ్రాంతులవుతూవుంటారు ఎందుకంటే ఆయన సన్నిధిలో వారు పొందే లనుభవం అనితరంగా, అనుపమానంగా, వుంటుంది. వారు ఆయనను వర్ణించే తీరు, ఇంచుమించుగా ఇలా వుంటుంది . ఆయన వారికి తెలిసిన ఏ ఇతర వ్యక్తి వంటివారు కాదు వారిని చూచీ చూడటంతోనే వారెవరో, వారినమస్య లేమిటో, ఇబ్బందు లేమిటో, సందేహో లేమిటో ఆయనకు అవగతం కావడం అనాయాసంగా వుంటుంది ఆయన చూపే గొప్ప అనుకంప ప్రేమ, వాత్సల్యం, అన్నింటికీ మించి ఆయన చుట్టూ ప్రవర్తిల్లే ఉల్లాసభరితమైన ఆహ్లాదకరమైన వాతావరణం వారు. అంతకుముందెన్నడూ చూచి ఎరుగనివి ఈ విషయాలు, ఆయన డైనందిన జీవితంలోని ఇంకా అనేక విషయాలు మానవ మాత్రుల ప్రమాణాలతో మనకు అలవాటైన తర్కంతో వివరించ దగినవి, పరీక్షించదగినవి, కావు. ఇలా చెప్పడం చాలా నెమ్మదిగా చెప్పడమే అవుతుంది ఆయన ఒక అద్భుత మూర్తి. ఆయన సర్వాతీతుడు. మానవ సహజమైన రాగద్వేషాలు, కోరికలు ఆయనను అంటజాలవు ఆయన దివ్య పురుషుడు. ఆయన మనకు తెలిసినమాటలతో వర్ణించడానికి గాని, మన మెరిగిన కొలమానాలతో అంచనా వేయడానికి గాని, సాధారణ మానవ ప్రమాణాలతో వివరించడానికి గాని అలవికాని వాడని ఫిర్యాదు చేయడం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి, అక్కడ పుట్‌బాల్ ఆడేందుకు వీలైన విశాల మైదానం లేదని ఫిర్యాదు చేసినట్లుగా వు టుంది.

బాల్యంలోనే ఆయన అసాధారణ ఆధ్యాత్మిక శక్తిని ప్రదర్శించినట్లు కనిపిస్తుంది గాలిలో చేయి వూపి, శూన్యం నుంచి రకరకాల వస్తువులను సృష్టించే శక్తిని చూపి, ఆయన గ్రామస్థులను ఆశ్చర్య పరిచారు. బాలుడుగా ఆయన మృదుభాషి శాంత స్వభావుడు ఇతరుల బాధలంటే, కష్టాలంటే మిక్కిలి సానుభూతిని చూపేవారు వసివాడివలె మమకారంతో స్నేహితులను అంటిపెట్టుకుని వుండేవారు - అనతికాలంలోనే ఆయన గ్రామంలో మహిమాన్విత బాలునిగా పేరు పొందారు పరిణత వయస్కులైన తరువాత కూడా ఆయన ప్రజలకు ఈనాటికీ అదే అనుకంపను, కరుణను చూపుతున్నారు అదిఆయన వ్యక్తిత్వంలో వ్రేళ్ళు పాదుకొన్న గుణాలు. తన వద్దకు వచ్చేవారికి ఉపశమనం కలిగించడం ఆయనలోని అతి సహజ లక్షణంగా కనిపిస్తుంది అందుకే వారికి ఆయనలో ఒక దివ్యశక్తి కనిపిస్తుంది. ఆయనలోని దివ్యశక్తి తరచుగా అప్రయత్నంగా అనేక విధాలుగా అభివ్యక్తమవుతూ వుంటుంది ఆయన శక్తులు ఇప్పుడు అసంఖ్యాకులైన ఆయన భక్తులందరికీ సువరిచితాలే. ఆయన బాల్యదినాలలో వలెనే ఇప్పుడు కూడా ఆయన శక్తులు 'మిరకిల్స్'గా అభివర్ణించ బడుతున్నాయి వాటిని వర్ణించడానికి ఇంగ్లీషులో అంతకంటే సముచితమైన పదం దొరకడం లేదు భగవద్గీతలో అట్టి శక్తి 'దివ్య విభూతిగా' పేర్కొన బడింది ఈ విషయమై ఒకరు ఈ క్రింది విధంగా ప్రశ్నించగా, బాబా స్వయంగా ఏమి చెప్పారో ఉదహరించడం మంచిది.

ప్రశ్న "స్వామిజీ! మీరు అలౌకిక శక్తులు (మిరికల్స్) ప్రదర్శిస్తున్నారు కదా ? వాటి ప్రయోజనం ఏవి టి ? ప్రకృతి ధర్మాలను ఉల్లంఘించ వచ్చునని తెలుసుకోవడం ప్రజలకు శ్రేయస్కరమా ? "

బాబా సమాధానం "లేదు లేదు. అలౌకిక శక్తులను లేను ప్రదర్శించడం లేదు కొందరు అసాధారణ శక్తులను ప్రదర్శిస్తున్న మాట నిజమే వారు యోగవిద్య ద్వారా కొన్ని శక్తులు సంపాదించుకున్నారు ధన సంపాదన కోసమో, కీర్తి కోసమో, పలుకుబడి కోసమో, లేక శిష్యవర్గాన్ని తయారు చేసుకోవడానికో వారు ఆ శక్తులను ప్రదర్శిస్తూ వుంటారు. మీరు చేటిని నా అలౌకిక శక్తులుగా భావిస్తున్నారో, అవి నా దివ్యత్వపు అసంకల్పిత నిదర్శనాలు. వాటిని ప్రదర్శించడం కోసం నేను శక్తిని సముపార్జించుకో లేదు. నా దివ్యత్వాన్ని నిరూపించుకోవడం కోసం నేను వాటిని ప్రదర్శించడం లేదు. విభావికి మీకు నాకు సంబంధించి సంతవరకూ అలౌకిక శక్తుల (మిరకిల్స్)కు ఎట్టి ప్రాధాన్యం లేదు. నన్ను గురించిన ఇతర విషయాలను శ్రద్ధగా గమనించండి. సెలవులలో ఇంటికి వచ్చి తిరిగి కళాశాలకు వెళ్ళబోతున్న కుమారుడికి తల్లి అతడి కిష్టమైన వంటకాలు అన్నీ వంటి వడ్డిస్తుంది. అలా ఎందుకు చేస్తుంది ? కుమారుడిని, తనకు ఇంకా దగ్గర చేసుకోవాలని కాదు. వంటలో తనకు గల నేర్పును తనయునికి ప్రదర్శించాలని కాదు. కేవలం అవ్యాజమైన ప్రేమవల్ల అలా చేస్తుంది ఆమె ప్రేమ కుమారునినుంచి తిరిగి ప్రేమగా ప్రతిఫలిస్తుంది. నేనూ నా ప్రేమను వ్యక్తం చేస్తాను. అది మిమ్ములను దైవ మార్గావలంబకులుగా చేసే నా దివ్య శక్తికి నిదర్శనం. మీరు చెబుతున్న అలౌకిక శక్తులను నేను సంకల్ప పూర్వకంగా 'ప్రదర్శించడం' లేదు. అది నా సహజ స్వభావం అది నా కార్యకరణ పద్ధతి, నా ప్రేమను, అనుగ్రహాన్ని వ్యక్తం చేసే పద్ధతి. "

దురవగాహములైన ఈ సమస్యలకు ఈ వ్యాస రచయిత వద్ద సమాధానాలు లేవు అటి క్లిష్ట విషయాలనుగురించి క్లుప్తంగానివరించాలంటే ఈ సృష్టిలో సృష్టి వేనుక గల విషయా లన్నింటికీ సమాధానాలు తెలుసుకోవా లంటే బహుశ మనిషిఇంకా చాలాచాలా దూరం పయనించ వలసి ఉంటుందని వినయపూర్వకంగా మనవి చేసుకోవడం తప్ప ఈ రచయిత చేయగలిగిం దేమీ లేదు. వివరణకు అందని ఈ విషయాలమాట అటుంచాచి, మన చుట్టూ గల పెక్కు సమస్యల నట్ల బాబా దృక్పథం నిజంగా విశేష మైనది ఉదాహరణకు ప్రపంచంలోని ప్రస్తుత మతాలను గురించి బాబా తరచుగా ఇలా చెబుతూ వుంటారు. యదార్థంగా ఒకే ఒక మతం వున్నది. అది ప్రేమమతం సైకి మతాలు విభిన్నంగా కన్పించ వచ్చు కాని, అన్నింటి గమ్యం ఒక్కటే ఆవులు వేరు వేరుగా కనుపించినా వాటి పాలు ఒక్కటే ఆభరణాలరూపాలువేరైనా వాటిలోని బంగారం మంతా ఒక్కటే. మిటాయిలు రకరకాలున్నా వాటిలోని చక్కెర ఒక్కటే. ప్రజల రూపాలు వేరైనా వారిలోని దివ్యాంశ ఒక్కటే.

ప్రచారం పట్ల ఆయన ఎంత మాత్రం ఆసక్తి లేదని ఆయనకు ఎరిగినవా రందరికీ తెలుసు ! ఆయన కానుకలను స్వీకరించరు. ప్రేమపూర్వక హృదయం తప్ప భక్తులనుంచి తా నేమీ కోర నని ఆయన చెబుతారు. "నా జీవితమే నా సందేశం" అని బాబా ఇటీవల తన ప్రసంగాలలో చెబుతున్నారు. ఇతరులకు బోధించే సూత్రాలను ఆచరణలో పెట్టని వారిని సరిదిద్దడానికి బాబా చిన్న తనంలోనే ఒక వ్యంగ్య నాటకాన్ని రచించారు. గ్రంథ పఠనం ద్వారా లభించే విజ్ఞానంవల్ల వివేకోదయం కలుగుతుందన్న హామీ లేదు. చూచిన దానిని, విన్నదానిని, చదివిన దానిని, నిజ జీవితంలో ఆచరణలో పెట్టాలి తమ పాండిత్య సారాన్ని ఆచరణలో పెట్టని పండితులను బాబా అనేక సందర్భాలలో తీవ్రంగా విమర్శించారు. అందుచేత ఆయన జీవితం ఆయన బోధలకు ఉదాహరణ లనదగిన సంఘటనలలో నిండివుండడంలో ఆశ్చర్యం లేదు. ఆయన ఇటీవల రెండు కళాశాలలను, ఒకటి బాలికలకోసం, మరొకటి బాలురకోసం ప్రారంభించారు ఆ కళాశాలల చిహ్నంలో భాగంగానూ, విద్యార్థులకుసామూహిక ప్రార్థనగానూ, ఉపనిషత్తులలోని ఈ క్రింది మాటలను ఉపయోగించాలని ఆయన ఆదేశించారు.

అసతోమా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగ మయ.

(అసత్యం నుండి సత్యానికి, తమస్సు నుండి జ్యోతిస్సు లోనికి, మృత్యువు నుండి అమరత్వానికి నన్ను నడిపించు. )

పై ఉపనిష ద్వాక్యాలు, వాటి అర్థం భారతదేశంలో అందరికీ తెలిసినవే. ఏ మతంలో పుట్టినా, ఏ మతాన్ని స్వీకరించినా, యావత్తు మానవ చరిత్రలకు మనుష్యు లందరూ అందోళనలతో, చికాకులతో, అవమానాలతో నించిన ఈ ప్రపంచాన్ని అసత్యంగా, అంధకారంగా, క్షణభంగురంగా పరిగణిస్తున్నారని ఆ వాక్యావల్ల తెలుస్తున్నది సత్యము, జ్యోతిర్మయము, శాశ్వతము, అయిన ప్రపంచంలోకి గమించడం కోసమే ఆ ప్రార్థన. దానిని సాధించడమే మానవ ప్రయత్న మంతటికీ పరమ లక్ష్యం కావాలి

ఒక్కొక్కప్పుడు పరమ నాస్తికులు బాబా వద్దకు వస్తూ వుంటారు ఆయన సన్నిధిలో కొద్ది క్షణాల గడపడంలో వారిలో సమూలమైన సంచలనం కలుగుతుంది అశ్రుపూరిత నయనాలతో వారు బాబా వద్దనుండి వెడుతూ వుంటారు. భగవంతునిలో తమ అవిశ్వాసపు మూలాన్ని తెలుసుకోవడానికవకాశమిస్తూ, వారి తంతంగా పర్యాలోచన చేయగోరుతారు. వ్యక్తిగతంగా నాకు ఆత్యాశ్చర్య కరంగా వివరణకు సాధ్యం కానిదిగా అనిపించే విషయం ఇదే ఒక్కొక్కప్పుడు ఆ విధముగా బాబా దర్శనం చేసుకునే నాస్తికుడు ఆత్మసంశోధనం ద్వారా పరివర్తన పొందడానికి పెక్కు నెలలు, సంవత్సరాలు కూడా పట్టవచ్చు ఆలస్యంగా పొందిన పరివర్తన మరింత దృఢం గా, శాశ్వతంగా వుంటుంది. దుష్ట్వ మంతా మనుష్యుల మనస్సులలోనే పుట్టుతుందనేది అందరూ అంగీకరించిన విషయం. అందుకే పెక్కుమంది మహనీయులు తమతోటిమనుష్యులమనస్సులనుమార్చడానికి ప్రయత్నించారు కాని, అది తేలికగా సాధ్యం కాలేదు. ఎందుకూ పనికిరాని మందబుద్ధులుగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా ఆశ వదులుకున్న విద్యార్థులు బాబా వద్దకు వచ్చి ఆయన ప్రారంభించిన కళాశాలల్లో చేరి, సూర్యప్రభా సన్నిభమైన ఆయన ప్రభావంతో అనుగ్రహంతో, సంపూర్ణంగా సంస్కృతులై, గుర్తించ లీలలేని మాతన వ్యక్తులుగా తిరిగి వెళ్లడం తరచుగా గమనిస్తూ వుంటాము అప్పటి వరకూ అసాధ్య మనుకున్న అట్టి పరివర్తనను సాధించడం అలౌకికశక్తి తప్ప మరేమీ కాదు. స్వయంగా చూస్తే తప్ప నమ్మలేని విషయం అది రూపదారియై ధూళి వలె వున్న తమను అదృష్ట వశాత్తూ బాబా చేరదీశారనీ, ఆయనవల్ల పొందిన దివ్యానుభూతితో తాము ఆరితేరిన స్వర్ణకారుని చేతిలోని బంగారంగా మారినామనీ ఆ విద్యార్థులే చెబుతారు ఆ విధంగా మారిపోయిన కుర్రవాడిని చూచి తండ్రి పొందే అనుభూతి అనుభవైకవేద్యం ఇవి వివరించడానికి, కొలవడానికి సాధ్యం కానివి యావ జ్జీవితం కాకపోయినా కనీసం అప్పు డప్పుడూ అయినా అటువంటి అనుభవాలు మనకభించడంచిములర్ది భవుతిక శాస్త్రజ్ఞాని సాధనాలతో తూకం వేయదగినవీ, కొలవ దగినవీ, గణిత శాస్త్రజ్ఞాని గూడ నంకేతాల వర్ణించ దగినవి కాక, వాటిని మించి మన చుట్టూ వున్న ప్రపంచానికి వేరే అర్థ మేదీ లేదన, కుంటే జీవితం విసుగుగా, ఎదుగుబొదుగు లేనిదిగా సంకుచితంగా, అనాకర్షకంగా వుంటుంది అధ్యాత్మికత, పాపభీతి, దైవ విశ్వాసం, అనాది నుంచి అధముల దాడులను తట్టుకొని నిలబడ్డాయి. ఇక ముందు కూడా తట్టుకొని నిలబడతాయి. మానవుని సంతోషానికి అవే ఆధార స్తంభాలుగా వుంటాయి.

పాపభీతిని ఒక్కొక్కప్పుడు ధైర్యలోపంగా, మనిషిలోని ఒక బలహీనతగా అపార్థం చేసుకుంటూ వుంటారు. అలాగే దైవవిశ్వాసాన్ని మూఢవిశ్వాసంగా భావిస్తూ వుంటారు వీటినుంచి విముక్తులు కావాలని ప్రజలకు బోధి చేస్తూ వుంటారు శ్రీసత్యసాయిబాబాఅందుకు పూర్తి భిన్నంగా పాపకృత్యాలకు పాల్పడ వద్దనీ, విశ్వాసాన్ని పెంపొందించుకోవలసిందనీ, తన ప్రతి ఉపన్యాసంలో ప్రజలకు గట్టిగా బోధిస్తూ వుంటారు. ఆయన ఉపన్యాసాలలో ఒక డానినుంచి ఉదాహరణగా ఈ క్రింది వాక్యాలు ఇస్తున్నాను. "భగవంతునిపట్ల అవిశ్వాస మనే మోసకారిజాడ్యంఉన్నప్పుడు చాలమంది ప్రజలకు పట్టుకుంది అది దైవ విశ్వాసపు చివరు మొలకలను కాల్చివేసి, జీవితాన్ని ఒక్కమీటలం చేస్తుంది తప్పొప్పులను నిర్ణయించడానికి తమవద్ద ఒక ప్రమాణం అంటూ ఏదీ లేకపోయినప్పటికీ, నిర్ణయించే శక్తి ఉన్నట్లుగా నటిస్తున్నారు. సందేహ మనస్కత, క్రోధం, ద్వేషం, అసూయ, వీటిని మొగ్గలోనే త్రుంచి వేయాలి మీకు నమ్మకం వున్నా, లేకపోయినా రామ నామం జపించండి అది మీలో విశ్వాసాన్ని చిగురింప చేస్తుంది విశ్వాసానికి ఆధారమైన నిదర్శనాన్ని అదే సృష్టించ గలదు."

## నీరై పారిపోయింది

మౌనంగా ఉన్న పూల నడకలంలో నోరు విప్పని శైల చిత్రాల మ్రోల గది చేరులో ఎన్నో అవమానాలు అనుభవించి దీపం కాస్తా ఆరిపోతుంది కాని గదే నష్టపడుతుంది చీకటి చేత మింగబడి

అప్పుడు ఒక ఆకు కూడా ఒక శతాబ్దంలా రాలుతుంది

ఆ నల్ల రాతి క్రింద గొంతు నలిగి ఒక నీరుందో లేక నా విరిగిపోయిన గొంతుందో ఏ దేశ ప్రమ్మరి గాలి వచ్చి దాన్ని దొర్లించి నాకు నా రహస్యాన్ని స్వాధీనం చేస్తుందో తెలీదు

ప్రతి వాన జల్లుకూ నా జీవితం లోయ రంగులు మారుతుంది అదే నదిలో నేను రెండోసారి ఈదడంలేదు పుట్టినప్పుడు పెట్టిన పేరుతోనే మారుతున్న నన్ను లోకం ఇంకా పిలుస్తోంది ప్రవాహంలో అదే నీరు ఎప్పుడూ ఉందని తెలీదు

సాయంకాలం సిగరెట్టు కాలుస్తోంది - మెలికెలు తిరుగుతూ నక్షత్రాల్లోకి పోతున్న పొగ చక్రాల్ని వెక్కి పిలిచి మళ్ళీ వాటిని సిగరెట్టుగా చెయ్యాలని చూస్తోంది.

( 'నీరై పారిపోయింది' కావ్యంనుంచి )

— గుంటూరు శేషేంద్రశర్మ.

# పేరులో ఉన్న కోవ ఎంత?

శతాబ్దాలుగా తెలుగులో నాటకాలొస్తున్నాయి. వాటిని నాటకాలంటున్నాం. సాహిత్యంలోని సంప్రదాయాలదృష్ట్యా వాటికి విలువగడుతున్నాం. ఇతర దేశాలలోని సాహిత్య ప్రక్రియల వల్ల వాటికి రూప నిర్దేశన చేస్తున్నాము. నన్నయ్యగారి ముందు నుంచి, నిన్నటి స్టేజి నటుడు తిక్కయ్య గారు ఈనాడు రచయితగా రంగులుమార్చిందాకా నాటకాలు మనిషిని మనిషిగా పోల్చిచూపే ప్రయత్నమే చేస్తున్నాయి. బలహీనతలన్నీ క్షమించాల్సింది గానూ, తప్పులయితే సర్దుకు పోవలసిందిగానూ పాతాలు నూరిపోస్తున్నాయి. మహా అయితే మనిషిలోనిదానవుణ్ణి చూపించి గొప్ప వీరోచిత కార్యంగా పరిగణిస్తున్నారు.సాధ్యమైన అధికారాన్నీ, సాపేక్షమైన డబ్బు కావాలి. అది అర్థంచేసుకునే వేక్షకత్వం పెరగడం తరువాతి మాట.

సూక్ష్మంగా ఉదహరించాలంటే చాలీచాలని గుమాస్తా, అర్థంకాని సంభాషణ చెప్పుట్టుగా పలికించవచ్చు. నగం చిరిగిన కేలండరు గోడకు వేలాడి ఉంటుంది. చాలీచాలని చొక్కా వో చేయి చిరుగుతో, మరో చేయి పూర్తిగా లేకుండానో ఉండొచ్చు. ఎగిరిపోతున్న పనికిరానికాగితాన్ని గొడుగు వూచతో నొక్కుతూ ఉండొచ్చు. మాయదారి క్రోటన్ వుప్పులే పుయ్యాలు — అన్న వాక్యం పలికించొచ్చు. పక్కనున్న క్రోటన్ మొక్కను చూపి ఒక కూర్పు,నిర్మాణ క్రమం, అభివృద్ధిక్రమం, గుణం, అన్నిటితోటీ చివరికీఏమవుతుందో తెలిపే నాటకాలు మురికిలో తెగచిప్పడ్డాయి. కళ్ళకి అంతా బంద .. అవే మెహాలు, అవే వేషాలు, అవే సంభాషణలు. మరో దృశ్యంలో ఏమవుతుందో సాధారణ ప్రేక్షకుడు సైతం చెప్పొచ్చు ఎన్నాళ్ళీ పతనం కొనసాగాలో.. మెహ బాగున్న ఆడదీ.. సినిమాలోచూచే ఆకంగనద్భాల్లా అర్థ గంట తర్వాత విలనూ, గంట తర్వాత దృశ్యం ఇంకొక గంట పోయిం తర్వాత ముగింపు అన్నీ చెప్పెయొచ్చు.

మరుక్షణంలో మనం ఏమవుతామో తెలియని నిజస్థితి బిజానికి మనమట్టూ ఉంది మనం మాట్లాడుతున్న మాటలకి సంబంధంలేకుండా, వీటిలోంచే కొలికి తీసుకుని మాట్లాడే వక్కవాళ్ళ సంభాషణలు మనకి రోజూ వినపడుతూంటాయి. అవతలవారు చెప్పినది వినకుండా ఆ నిమిషానికి స్ఫురించే ఆలోచనలతో ఆడుకునే మనస్తత్వం మనకుంది ఇది మన్ము జగత్తులోని ప్రతిరూపం ప్రతి రూపంలో మళ్ళా వక్రీభవనతలం ఉండవచ్చు. మనిషి ఏకాకితనపు గోల, ప్రేమరాహిత్యపుభావ్యం, ప్రేమతెచ్చి పెట్టే అస్వాధీనత — ఇన్ని నాటకతలంపై రచయితలకోసం ఎదురుచూస్తున్నాయి. బతుకంతా ఎవరికో ఒకరికి దాస్యంకాదా? తండ్రికీ, తల్లికీ, బడివంతులుకీ, చదువుకీ, ప్రేమికీ,కలిగివుందామనుకున్న తనానికీ, కొందరి ఆలోచనలకీ, నమ్మామనుకున్న సత్యానికి, దేనికోదానికి తలవంచడం కాదా? ... మూలగా .. ఒంటిగా, టేబిల్‌పైన విరిగిన ఫ్లవర్‌వేజ్‌లో తలవంచిన పువ్వు, వాడిన పువ్వు, నిరుద్యోగి మనస్సులో భావనని స్పేజిమీద చూపించ లేదూ ..?? అ సత్యాన్ని నమ్మినా, సత్యాన్ని నమ్మి యుగాలుగా యుద్ధాలు జరిగినా నిజంగా ఎదిరించాల్సింది నమ్మకం అనే వ్యవస్థనుకాదూ .. నిజమైన స్థితి ఏమిటో తెలిసినా తెలియకుండా పోయినా కటిక చీకటిలో చిన్న చిన్న టార్చీలకాంతితో వెతుకుతున్న దేవతా విగ్రహాల మొహంకోసమా? పూజచేసేటి

[మిగతా 6 వ పేజీలో]

## శ్రీ పన్నాల సుబ్రహ్మణ్యభట్టు

మోజాసి సామాజిక పరిమితులకు లోబడి చూపిస్తున్నారు వ్యక్తిగత పరిణామాలకు అడ్డంపడుతున్నారు భూస్వామ్య తేపాలేరు మీద క్రౌర్యం, అతని కూతురు మీద నీచ చూపు, పర్యవసానం — ఇవే నాటకాలకి జీవగర్ర

ప్రేమా, వెర్రిమొర్రి త్యాగాలు, కళ్ళమ్మట నీళ్ళు, మేనరికాలు, చావు వల్ల వచ్చిన ఆర్థిక సంక్షోభం, మధ్యతరగతి జీవితాల, ఆడంబరి జీవితాల చూపు ఇంతకుమించి ఈ తెలుగు నాటకాల గజంబద్ధ ఇంకేమీ కొలవడంలేదు. ఇవికాక ప్రపంచంలో ఇంకా ఉన్నాయి. బహిర్గతంగానూ,అంతర్గతంగానూఎన్నో నీడలు రాకాసిలాపెరుగుతున్నాయి పిరిగ్గా తలదాచుకుంటున్నాయి. మనిషి అంతర్జగత్తుకు, బహిర్ జగత్తుకీ మధ్య ఉన్న అగాధాన్ని కొలిచే మీటరు బద్దల్లేవు దశాంశ భాగాలు మైక్రోస్కోపులో కలవర పెట్టడం లేదు అంతర్‌జగత్‌లోని వికారరూపం, విశ్లేషణతో ఎదగడం లేదు. మనిషి ఒంటరి ఆలోచనలు కొన్ని అభూతకల్పనలు తార్కిక సత్యాన్ని భరించగల స్తోమతు అందరికీ ఉండడం లేదు.

ఆలోచనల వయస్సిచ్చే తేడాలు, వయస్సులో ఎదిగిన తండ్రిమీద, వయస్సులో ఎదగని పిల్లమీద చూపే ప్రభావాలు వేరు భువుగోళికంగా కట్టువేడిపోయిన పూపాలూ, వివేచనా రహితంగా ప్రవర్తించే చదువుకున్న కుటుంబాలూ, అవసరంకొద్దీ వేసుకొనే గొడుగులూ ఎలాంటి అంతరార్థాన్ని సృష్టించగలవో ఒకసారి నాటకం చెప్పటంలేదు ఆగొడుగు నీడల వినికిడి అర్థంకావాలి. ఆ దృష్టి రచయితకుకావాలి ఆ దృష్టినివ్యక్తం చేసే సృజనాత్మక ప్రతిభ దర్శకుడికి కావాలి. అది అర్థంచేసుకునే వేక్షకత్వం పెరగడం తరువాతి మాట.

మోజాసి సామాజిక పరిమితులకు లోబడి చూపిస్తున్నారు వ్యక్తిగత పరిణామాలకు అడ్డంపడుతున్నారు భూస్వామ్య తేపాలేరు మీద క్రౌర్యం, అతని కూతురు మీద నీచ చూపు, పర్యవసానం — ఇవే నాటకాలకి జీవగర్ర

ప్రేమా, వెర్రిమొర్రి త్యాగాలు, కళ్ళమ్మట నీళ్ళు, మేనరికాలు, చావు వల్ల వచ్చిన ఆర్థిక సంక్షోభం, మధ్యతరగతి జీవితాల, ఆడంబరి జీవితాల చూపు ఇంతకుమించి ఈ తెలుగు నాటకాల గజంబద్ధ ఇంకేమీ కొలవడంలేదు. ఇవికాక ప్రపంచంలో ఇంకా ఉన్నాయి. బహిర్గతంగానూ,అంతర్గతంగానూఎన్నో నీడలు రాకాసిలాపెరుగుతున్నాయి పిరిగ్గా తలదాచుకుంటున్నాయి. మనిషి అంతర్జగత్తుకు, బహిర్ జగత్తుకీ మధ్య ఉన్న అగాధాన్ని కొలిచే మీటరు బద్దల్లేవు దశాంశ భాగాలు మైక్రోస్కోపులో కలవర పెట్టడం లేదు అంతర్‌జగత్‌లోని వికారరూపం, విశ్లేషణతో ఎదగడం లేదు. మనిషి ఒంటరి ఆలోచనలు కొన్ని అభూతకల్పనలు తార్కిక సత్యాన్ని భరించగల స్తోమతు అందరికీ ఉండడం లేదు.

ఆలోచనల వయస్సిచ్చే తేడాలు, వయస్సులో ఎదిగిన తండ్రిమీద, వయస్సులో ఎదగని పిల్లమీద చూపే ప్రభావాలు వేరు భువుగోళికంగా కట్టువేడిపోయిన పూపాలూ, వివేచనా రహితంగా ప్రవర్తించే చదువుకున్న కుటుంబాలూ, అవసరంకొద్దీ వేసుకొనే గొడుగులూ ఎలాంటి అంతరార్థాన్ని సృష్టించగలవో ఒకసారి నాటకం చెప్పటంలేదు ఆగొడుగు నీడల వినికిడి అర్థంకావాలి. ఆ దృష్టి రచయితకుకావాలి ఆ దృష్టినివ్యక్తం చేసే సృజనాత్మక ప్రతిభ దర్శకుడికి

వ్యంగ్య రచన

# అప్పురూపకళాప్రక్రియ



ఈ బాలకంతో పెడితే అప్పు ఎవడిస్తాడు?

ఒక ఆసామికి డబ్బు అవసరం వచ్చింది వైద్యుడి దగ్గరకి వెళ్ళి అప్పు అడిగాడు ఆయన యివ్వనుపొమ్మన్నాడు. దానితో ఆ ఆసామికి గుండె బద్దలయ్యేటంత ఆశా భంగం కలిగింది !

'అప్పిచ్చు వాడు వైద్యుడు' అని చిన్నప్పుడు సుమతీ శతకంలో చదువుకున్నాడు ఆ పద్యంలో మొదటి పాదం మాత్రమే గుర్తుంది పాపం అతనికి.

అందుకని సుమతీ శతకం అంతా అబద్ధాల పుట్ట అని నిర్ణయించుకున్నాడు.

అంత అమాయకుడికి అప్పు ఎలా పుడుతుందండీ యీ రోజుల్లో !

అప్పు చేయడం గూడ ఒక కళ ! దానికి అధ్యయనం, అభ్యాసం అవసరం!

ఇది కలియుగం ! డబ్బుతో అవసరం రావడం, అప్పులు చేయడం యీ యుగ ధర్మాలు !

కలియుగా రంభంలో భూలోకంలో అవతరించిన తిరుపతి వెంకటేశ్వర స్వామికే డబ్బు అవసరం వచ్చి, అప్పు చేయక తప్పింది గాదు.

శ్రీ మహాలక్ష్మి శ్రీహరి మీద అలిగి వైకుంఠం విడిచి వెళ్ళిపోయిందిట. తపోన వెదుక్కుంటూ — తిరిగి తిరిగి — చివరికి శ్రీహరి భూలోకాని కొచ్చాడు శ్రీనివాసుడుగా ! వెదకి వెదకి —అలసిపోయి, తిరుమల కొండ మీద వకుళాదేవి ఆశ్రమంలో తలదాచుకున్నాడు

ఒకనాడు అలా షికారు వెళ్లడం, ఆకాశ రాజుగారి కూతురు పద్మావతి దేవిని పార్కులో కలుసుకోవడం — మొదటి చూపులోనే పరస్పరం ప్రేమించు కోవడం — వారి గూటు ప్రేమని కాచనరేక పెద్దవాళ్లు ఒప్పుకోవడం — సుముహూర్తం నిశ్చయించడం జరిగింది

పెళ్లి కన్యాదాత యింట్లో జరిగినా — పెళ్ళికొడుకు తరపున గూడ కొంత ఖర్చు వుంటుంది గదా! వధువు రాజుగారి కూతురు మరి ! ఆవిడ

డి వి. వరసరాజు

'స్టేటస్'కి తగినట్లు నగా నట్రా పెట్టాలా ? పైగా శ్రీనివాసుడి తరపు బంధు వర్గం పెద్దది ! ముల్లో, కాల నుంచి వచ్చే బంధువులకు, స్నేహితులకూ — భాజింగులూ, బోర్డింగులూ, రిసెప్షన్లూ, డిన్నర్లూ — బోలెడంత ఖర్చు ! డబ్బు కావాలి !

పెళ్లి కొడుకు చూస్తే — సిరితొలగిపోయిన శ్రీనివాసుడు ! ఆశ్రమవాసి ! చేతిలో చిల్లి గవ్వలేదు ! 'ఏం చేయాలా' అని మొఖం వాలేసి కూర్చున్నాడు శ్రీనివాసుడు.

అప్పుడు నారదుడు ఒక సలహా చెప్పాడు "అప్పు చెయ్యవయ్యా !" అన్నాడు.

'అప్పా ?' అని ఆశ్చర్య పోయాడు శ్రీనివాసుడు !

"అవును ! యిది కలియుగ

# రాయలసీమలో పట్టు పరిశ్రమ

పట్టు పరిశ్రమ అంటే కర్ణాటక రాష్ట్రం గుర్తుకు వస్తుంది దేశంలో ఉత్పత్తి అయ్యే పట్టులో 80 శాతం కర్ణాటక రాష్ట్రంలో తయారు చేస్తున్నారు మనరాష్ట్రానికి పట్టుపరిశ్రమ క్రొత్తదనే చెప్పాలి 1935 సంవత్సరం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పట్టు పరిశ్రమకు "కాళ్లేసార్" కేంద్రంగా ఉన్నది ఆ ప్రాంతంలోని రైతులకు కావలిసిన మిశ్రమ జాతి గ్రుడ్లు తయారుచేయుటకు కావలిసిన విదేశీ పట్టుపురుగులను పెంచేమిత్తం వలమనేరులో ఒక ఫారం నెలకొల్పబడినది ఈఫారమ్ మనరాష్ట్రంలో పట్టు పరిశ్రమాభివృద్ధికి నాంది అప్పటిలో రైతులకు ఈ పరిశ్రమ అంటే ఏమీ తెలియదు ప్రభుత్వంకూడా నిదేశ పట్టు పురుగుల పెంపకము పైనే శ్రద్ధవహించుట జరిగినదే కాని, రైతులలో ఈ పరిశ్రమను ప్రవేశపెట్టి యుండలేదు. మద్రాసు రాష్ట్ర గవర్నర్ సర్ హెచారాలైన శ్రీ పాంటా రామమూర్తి గారు 1947 సంవత్సరంలో ఈ పరిశ్రమను ఆంధ్ర ప్రాంతానికి విస్తరింపజేయుట గురించి ఆదేశాలు జారీ చేశారు ఆ ఆదేశానుసారంగా, హిందూపూర్ చింతపల్లి, చింతపూడి, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పరిశ్రమ ప్రవేశపెట్టి బడినది. కర్ణాటక రాష్ట్రం సరిహద్దు జిల్లాలైన అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఈ పరిశ్రమ బాగా విస్తరించినది. దీనికి ముఖ్య కారణం ఈ జిల్లాలోని బళ్లారి, కుప్పం, పుంగనూర్, మదనపల్లి, వాయిలేపాడు, అనంతపూర్ జిల్లాలోని కదిరి, హిందూపూర్, మడకశిర, తాలూకాలు కర్ణాటక రాష్ట్రానికి ఆనుకొని వుండుటవల్ల రైతులు పండించిన పట్టు గూళ్ళు ఆ రాష్ట్రంలోని మార్కెట్ కేంద్రాలలో అమ్ముటకు అవకాశం వుండుట

ఈ పట్టు పరిశ్రమ రాయలసీమలోనే పరిమితమై వుండడానికి కారణం పట్టు పురుగులు పెరుగుటకు చల్లని వాతావరణం కావాలనే అపోహవల్లనే. ఈ మధ్య ఒక సంవత్సరం నుండి ఈ పరిశ్రమ చిత్తూరు జిల్లాలోని పల్లమ్ప్రాంతాలైన చంద్రగిరి, పుత్తూరు చిత్తూరు తాలూకాలలోను, అనంతపురం జిల్లాలోని పెనుగొండ, ధర్మవరం, కళ్యాణదుర్గం తాలూకాలలోనూ, ఉష్ణ ప్రాంతాలైన కడప జిల్లాలోని పులివెందల, రాజంపేట, రాయచోటి, కడప తాలూకాలలోనూ, కర్ణాటక జిల్లాలోని ద్రోణాచలం, నంద్యాల తాలూకాలలోనేకాక, నెల్లూరు జిల్లాలోని గూడూరు, నెల్లూరు తాలూకాలలో కూడా విస్తరించబడినది రాష్ట్రం అతి ఉష్ణ ప్రదేశాలైన కృష్ణా, గుంటూరు జిల్లాలో కూడా ఈ పట్టు పరిశ్రమ విస్తరించిన రాయలసీమలో ఈ మల్బరీ తోటసాగు దాదాపు 5,000 ఎకరాలలో జరుగుతున్నది.

రాయలసీమలో ఈ పట్టు పరిశ్రమాభివృద్ధికి ముఖ్య కారణాలు పరిశీలించిన—కర్ణాటకరాష్ట్రానికిసమీపంలో వుండడం ఈ రాయలసీమ ప్రాంతం వెనుకబడి వున్నందువలననూ, వ్యవసాయం చిన్న చిన్న బావులపైననే ఆధారపడి యుండడం వలనను, మిగతా వాణిజ్య పంటలైన పొగాకు, పత్తికి అనుకూలాలు సరిగా లేనందువలనని తెలుస్తున్నది

ఈ కుటీర పరిశ్రమలో ముఖ్యంగా గమనించదగిన విషయాలు.

1 అతి తక్కువ పెట్టుబడితో శ్రీఘ్రకాలంలో ఎక్కువ ఆదాయం పొందడం.

2 నీటి ఎద్దడిగల ప్రాంతాలలో తక్కువ నీటి వినియోగంతో మల్బరీ తోటలను సాగుచేయడం.

3 ఈ పరిశ్రమవల్ల ఎక్కువ మందికి ఉపాధి కల్పించడం

రాయలసీమ జిల్లాలలో అతి వెనుకబడిన చిత్తూరు జిల్లా ఈ పరిశ్రమకు చాలా అనుకూలమైనది. 1969 సంవత్సరంలో ఈ జిల్లాలో 50 ఎకరాలలో మాత్రమే సాగు అయిన మల్బరీ తోటలు ఈనాడు 1700 ఎకరాలలో పెంచబడుతున్నవి ఈ సంవత్సరాంతానికి 3000ఎకరాలవేరకు మల్బరీ తోటల పెంపకం జరగగలదని అంచనా. ఈ కుటీర పరిశ్రమలు రెండు భాగములుగా విభజించవచ్చును (1) మల్బరీ తోటల సాగు, (2) పట్టు పురుగుల పెంపకం ఈ కుటీర పరిశ్రమను చేపట్టడానికి రైతుకు మెరకభూమి, విస్తారమైన నీటి వనరు కావాలి

భూమిని 4 లేక 5 సార్లు బాగా దున్ని ఒకటిన్నర అడుగుల దూరంలో సాళ్ళు తోలాలి. పొడుగాటి మల్బరీ పుల్లలు సంపాదించాలి. వీటిని ప్రభుత్వ సిల్కు ఫారములలో ఉచితంగా ఇస్తారు రైతుల తోటలలో నుంచి కూడా ఉచితంగా లభిస్తాయి ఈ పొడుగాటి మల్బరీ పుల్లలను 3 గణుపులు వుండే టట్లు చిన్నవిగా కత్తిరించుకోవాలి. ఈ చిన్న పుల్లలను గణుపులు పైకి వచ్చునట్లు సాళ్ళలో 4నుంచి6అంగుళ మన దూరంలోగి ఏటవాలుగా నాటాలి. 2 లేక 3 సార్లు 3 రోజుల కొకసారి నీరు కట్టాలి తరువాత భూమినిబట్టి వారం రోజులకొకసారి నీరు కట్టినచాలు. ఈ తరుణంలో ఎరువులు వేయనవసరంలేదు. వారం, పది రోజులలో గడ్డిపుల్లలు పచ్చని మొక్కలు పెరగడం ఆరంభిస్తాయి. కలుపు మొక్కలు పెరగకుండా తీసేస్తుండాలి. పుల్లలు నాటిన 6 వారములకు ఎకరానికి 10 టన్నుల చొప్పున ఎరువుల ఎరువు, కంపోస్టు గాని, లేక 5 లేక 6 టన్నుల కొబ్బరి ఎరువుగానీ సాళ్ళలోనికి సారుమిర్చాలి

ఎరువు వేసి 2,3 నెలలకు లోపల మల్బరీ మొక్క 3,4 అడుగుల పరుగు పెరిగి ఎట్టి పురుగులకు మేపేటానికి అనువుగా వుంటుంది

పురుగులను పేపింతరువాత మల్బరీ మొక్కలను ఖాళీ ఎట్టాలికి కొట్టకపోతే ఎకరానికి బదులు 17,17-17 మిత్రము ఎరువులను అర బస్తా యూరియాతరువాత మొక్కల దగ్గరపడే నీళ్ళు కట్టుతూ వుండాలి 45 రోజులలో చెట్టు పుల్లే పురుగులు పేట్టుటకు అనువుగా లభ్యమవుతుంది ఈ పద్ధతిలో మొదటి సంవత్సరంలో 3 లేక 4 పంటలు, రెండవ సంవత్సరంలో 5 లేక 6 పంటలు పండించగా తిరిగి మల్బరీ చెట్లు ఒకసారి వల్బరిచెట్లు నాటితే 10, 15 సంవత్సరాలవరకు పంటలు వస్తాయి

కాబట్టి ఎం 5 రకపు కొత్త ఎం మరియు విలాయితిబెల్జాలో ప్రవేశపెట్టబడినది ప్రస్తుతం సుమారు 100 ఎకరాలలో సాగుబడిలోనున్నది ఈ పంటకు పాత మల్బరీ కంటే 30 శాతం ఎక్కువగా ఆకు దిగుబడి వస్తున్నది ఈ కొత్త పంటకు సారం పాత చేసే ఎద్దడికూడా లేకుండా సారవంతమైన పై ఎద్దడేలేని సారుకు సారుకు 2 అడుగుల, మొక్కకు మొక్కకు 9 అంగుళముల ఎడం వుండాలి

పట్టు పురుగులు వెంచుటకు కావలిసినవి (1) ఒక ప్రత్యేకమైన గది లేక పూరగుడిసె (కొట్టము), (2) స్టాండ్లు, (3) వెదురు ఎట్టలు, (4) చంద్రికలు, (5) కత్తెర, (6) రతి పీట. సుమారు ఒక ఎకరపు మల్బరీ తోటకు రు 2000 ఖర్చు చేస్తే ఎరికరాలు అవసరము. ఎట్టపురుగు గ్రుడ్లు ప్రభుత్వ కేంద్రాలలో ఉచితంగా లభిస్తాయి. ఎకరాకు కనీసం 300 గ్రుడ్లు పెంచవచ్చు. లేయింగ్స్ దశ లోజుల విడిపించి మార్కెటింగుకు అమ్ముకునికి ఏర్పాటుచేస్తారు

ఈ ఎద్దలికి పైచెప్పిన ఎరువుతో కాక కర్రతో చేయబడిన 3×2 అడుగుల సైజు ట్రేలు, పేపర్ షీటు (పిల్లలు రాసేటివి) ఫోం (స్పంజి పుల్లలు( కావలిసి వస్తాయి

ఎట్టు గ్రుడ్లు ఈ చిన్న కర్ర ట్రేలలో పేపర్ షీట్ పేపర్ పై ట్రే 1 టు 15 లేక 16 లేయింగ్స్ చొప్పున పరిచివలెను ట్రే ఎట్టు ఫోంపేడ్ లడిపి పైన పేపర్ పేపర్ పూసి వేయాలి పురుగులు పేగ్గ వెంటనే మల్బరీ ఆకు ఆకులు పరుగులు పైన పరవాలి రోజుకు 2 సార్లు ఉదయం 8 గంటలకు, సాయంకాలం 6 గంటలకు ఆకు వేస్తే చాలును. పగటి పూట పురుగులకు పురుగులు లయయాకై ఎప్పుడు పైనపరుచబడిన పేపర్ షీట్ పేపర్ తీసివేయవలెను పురుగు పెరిగి పెంటలు వాటిని ఎట్టలలోనికి పురుగులను మార్చుటకు, ఆకులు కోయడం పని, పై పరమాత్రం పేపర్ షీట్ పేపర్ మాత్రం కప్పవలెను మూడవ పొర పరిణతి చెందగానే పై రాగిపరుగు లేవో, తాలు రెండవ పొర పరిణమించు వంటి పురుగు పనిగా పనికి రోజులు 3 లేక 4 సార్లు ఆకులేస్తే చాలును.

ఈ ఎద్దతిలను రైతులకు ఇచ్చుటకు కాక, పురుగులు ఆరోగ్యవంతంగా పెరుగుటయే గాక, దిగుబడి కూడా ఎక్కువ వస్తుంది

ఒక ఎకరానికి మల్బరీ తోటలో రైతు సంవత్సరానికి 1500 బండి 2500 వరకు లేయింగ్స్ పెంచవచ్చు ఇది 500 నుంచి 700 కిలో గ్రాములు ఎటు గూడు తయారుచేస్తాయి వీటిని సగటున కిలో ఒకటికి 25 రూపాయల చొప్పున 1,500 రూపాయలబండి 17,500 రూపాయలవరకు ఆదాయం వస్తుంది. పట్టు పురుగులు నాటినప్పటి నుంచి వ్యవసాయానికి పురుగులు పెంచడానికి, లేయింగ్స్‌కు (పరికరములు మినహాయించి) సుమారు 2,500 రూపాయలు ఖర్చు అవుతుంది నికరంగా పదివేల రూపాయల నుండి 15,000 రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు చిత్తూరు జిల్లాలో 20,000 రూపాయల వరకు ఆదాయం వచ్చినవారు కూడా వున్నారు.

పట్టు పరిశ్రమను చేపట్టిన రైతు యిప్పటివరకు పట్టు గూళ్ళను కర్ణాటక రాష్ట్రంలోని కోలార్, శిద్దలఘట్ట చింతామణి, చిక్‌బళాపూర్ ప్రభుత్వ మార్కెట్లలో వ్యయప్రయాసలతో అమ్ముకొంటున్నారు జిల్లాలో పరిశ్రమ ఎక్కువగా విస్తరించక పోవడానికి కూడా ఒక కారణం ఈ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి 6 మాత్రాల పథకంక్రింద, అనావృష్టి నీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం క్రింద 50 శాతం సబ్సిడీ చొప్పున రీలింగ్ డివిజన్ సహకార సంస్థలకు, ఇతర వ్యక్తులకు సరఫరా చేస్తున్నది ఇప్పుడు 10 సిల్క్ రీలింగ్ యూనిట్లు పనిచేస్తున్నవి. జిల్లాలో పట్టు పరిశ్రమ చేసే కార్మికులు లేకుండటవల్లనే పనిచేసే రీలింగ్ రీలింగ్ శిక్షణ కేంద్రం పెట్టవలసి వచ్చింది. ఆరోగ్యవరం డెవలప్‌మెంట్ బ్లాకు పరిధిలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ముఖ్య కారణాలు పరిశీలించిన—కర్ణాటకరాష్ట్రానికిసమీపంలో వుండడం ఈ రాయలసీమ ప్రాంతం వెనుకబడి వున్నందువలననూ, వ్యవసాయం చిన్న చిన్న బావులపైననే ఆధారపడి యుండడం వలనను, మిగతా వాణిజ్య పంటలైన పొగాకు, పత్తికి అనుకూలాలు సరిగా లేనందువలనని తెలుస్తున్నది

ఈ కుటీర పరిశ్రమలో ముఖ్యంగా గమనించదగిన విషయాలు.

1 అతి తక్కువ పెట్టుబడితో శ్రీఘ్రకాలంలో ఎక్కువ ఆదాయం పొందడం.

2 నీటి ఎద్దడిగల ప్రాంతాలలో తక్కువ నీటి వినియోగంతో మల్బరీ తోటలను సాగుచేయడం.

3 ఈ పరిశ్రమవల్ల ఎక్కువ మందికి ఉపాధి కల్పించడం

రాయలసీమ జిల్లాలలో అతి వెనుకబడిన చిత్తూరు జిల్లా ఈ పరిశ్రమకు చాలా అనుకూలమైనది. 1969 సంవత్సరంలో ఈ జిల్లాలో 50 ఎకరాలలో మాత్రమే సాగు అయిన మల్బరీ తోటలు ఈనాడు 1700 ఎకరాలలో పెంచబడుతున్నవి ఈ సంవత్సరాంతానికి 3000ఎకరాలవేరకు మల్బరీ తోటల పెంపకం జరగగలదని అంచనా. ఈ కుటీర పరిశ్రమలు రెండు భాగములుగా విభజించవచ్చును (1) మల్బరీ తోటల సాగు, (2) పట్టు పురుగుల పెంపకం ఈ కుటీర పరిశ్రమను చేపట్టడానికి రైతుకు మెరకభూమి, విస్తారమైన నీటి వనరు కావాలి

భూమిని 4 లేక 5 సార్లు బాగా దున్ని ఒకటిన్నర అడుగుల దూరంలో సాళ్ళు తోలాలి. పొడుగాటి మల్బరీ పుల్లలు సంపాదించాలి. వీటిని ప్రభుత్వ సిల్కు ఫారములలో ఉచితంగా ఇస్తారు రైతుల తోటలలో నుంచి కూడా ఉచితంగా లభిస్తాయి ఈ పొడుగాటి మల్బరీ పుల్లలను 3 గణుపులు వుండే టట్లు చిన్నవిగా కత్తిరించుకోవాలి. ఈ చిన్న పుల్లలను గణుపులు పైకి వచ్చునట్లు సాళ్ళలో 4నుంచి6అంగుళ మన దూరంలోగి ఏటవాలుగా నాటాలి. 2 లేక 3 సార్లు 3 రోజుల కొకసారి నీరు కట్టాలి తరువాత భూమినిబట్టి వారం రోజులకొకసారి నీరు కట్టినచాలు. ఈ తరుణంలో ఎరువులు వేయనవసరంలేదు. వారం, పది రోజులలో గడ్డిపుల్లలు పచ్చని మొక్కలు పెరగడం ఆరంభిస్తాయి. కలుపు మొక్కలు పెరగకుండా తీసేస్తుండాలి. పుల్లలు నాటిన

ఆరోగ్యవరంలో ఎం. 5 హైబ్రిడ్ మల్బరీ కొమ్మలను నాటుతున్న దృశ్యం



పట్టుపురుగులకు మేతకోసం మల్బరీ ఆకులను కోస్తున్న దృశ్యం

పరి కాగితములమీద పెట్టబడి వుంటాయి. (లేయింగ్స్ ఉగ్రగా ఒక ఆడ పురుగు పెట్టిన 300 నుండి 400 గ్రుడ్లు వస్తాయి. వాటిని వెదురు ఎట్టలలో పాత న్యూస్ పేపరు పరిచి దానిమీద పెట్టాలి. గ్రుడ్లు పెట్టిన 1 వ రోజున పొదిగి బయటికి వస్తాయి. అప్పుడు ఈ పురుగులు చిన్నచీమలవలె వుంటాయి. లేత మల్బరీఆకును తీసి కొని వచ్చి సన్నగా లరిగి ఆ పురుగుల పై పరిచే చేయాలి పురుగులు 10,15 నిముషాలలో ఆకుపై కి తినుటకు వస్తాయి. అప్పుడు ఒక కోడి ఈకతో వెల్లగా తట్టలో వేసిన పాత న్యూస్ పేపర్‌లోనికి తీసుకొనవలెను. 100 లేయింగ్స్‌కు ఒక చదరపుటడుగు వైశాల్యంలో బెడ్డుమాదిరి ఈకె సహాయముతో చేయాలి ప్రతి 3 గంటలకు ఒక పర్యాయము మల్బరీ ఆకు వేస్తూ వుండవలెను. అలా రోజుకు 6,7 సార్లు ఆకు వేయవలెను 3 వ రోజు కోడిఈకతో ఈ బెడ్ మీద పైపొరను పురుగులతోసహా పేరుచేసి వేరే ఎట్టలోనికి మార్చాలి 5 వ రోజు పురుగులు పొరమార్చుకొనే దశకు వస్తుంది. ఈదశలో పురుగులు దాదాపు 18 గంటలకుండి 24 గంటల వరకు ఆహారం తినవు. పాతచర్మమును వదలి క్రొత్త చర్మంతో ఆకుమీదకు వచ్చిన తరువాత మళ్ళీ లేత మల్బరీ ఆకును ఉంచి వేయాలి రోజుకు ఒక సారి పురుగులతో సహా ఆకు పైపొరమాత్రం రీసి వేరే ఎట్టలోనికి మార్చుకోవాలి 3 లేక 4 రోజులో రెండవసారి చర్మము మార్చుకొనే దశకు వస్తాయి శరీరంగ 4 పర్యాయములు పొర వదలును. నాల్గవసారి పొరవిడిచిన తరువాత పురుగులు ఆకులు ఎక్కువగా తింటాయి. నాల్గవ పొర వదిలేంతవరకు తిన్న ఆకుకు 5 ఇంతలు ఈ 5 రోజులలో తింటాయి నాల్గవ పొర వదిలిన 5,6 రోజులకు పురుగుపెరుగుటకు సిద్ధమవుతుంది. ఈదశలో పట్టు పురుగులు తెల్లని రంగుగుండి బంగారు రంగులోనికి మారతాయి. వాటిని మాత్రం ఎట్టలలో వుండే నీవి చంద్రికలలో (లేయింగ్ పేపరు వేదర తడికలతో అల్లబడినవి) వేయవలెను. అలా చంద్రికలలో వేసిన పట్టు పురుగు 24 గంటలలో ఆ చంద్రికలలో పట్టు గూడును అల్లుట పూర్తి చేస్తుంది అలా అల్లబడిన పట్టు గూడును చంద్రికల నుండి నాల్గవ రోజున విడదీసి మార్కెటింగుకు అమ్ముకునికి ఏర్పాటుచేస్తారు

ఈ పట్టు గూళ్ళను ఎండలో ఆరబెట్టి ఎండ తగిలి పురుగులు చనిపోయిన గూళ్ళను ఏరివేసి మిగిలిన గూళ్ళను మార్కెటుకు పంపుతారు

పట్టు పురుగుల పెంపకానికి కావలిసినవి (1) ఒక ప్రత్యేకమైన గది లేక పూరగుడిసె (కొట్టము), (2) స్టాండ్లు, (3) వెదురు ఎట్టలు, (4) చంద్రికలు, (5) కత్తెర, (6) రతి పీట. సుమారు ఒక ఎకరపు మల్బరీ తోటకు రు 2000 ఖర్చు చేస్తే ఎరికరాలు అవసరము. ఎట్టపురుగు గ్రుడ్లు ప్రభుత్వ కేంద్రాలలో ఉచితంగా లభిస్తాయి. ఎకరాకు కనీసం 300 గ్రుడ్లు పెంచవచ్చు. లేయింగ్స్ దశ లోజుల విడిపించి మార్కెటింగుకు అమ్ముకునికి ఏర్పాటుచేస్తారు

ఈ ఎద్దలికి పైచెప్పిన ఎరువుతో కాక కర్రతో చేయబడిన 3×2 అడుగుల సైజు ట్రేలు, పేపర్ షీటు (పిల్లలు రాసేటివి) ఫోం (స్పంజి పుల్లలు( కావలిసి వస్తాయి

ఎట్టు గ్రుడ్లు ఈ చిన్న కర్ర ట్రేలలో పేపర్ షీట్ పేపర్ పై ట్రే 1 టు 15 లేక 16 లేయింగ్స్ చొప్పున పరిచివలెను ట్రే ఎట్టు ఫోంపేడ్ లడిపి పైన పేపర్ పేపర్ పూసి వేయాలి పురుగులు పేగ్గ వెంటనే మల్బరీ ఆకు ఆకులు పరుగులు పైన పరవాలి రోజుకు 2 సార్లు ఉదయం 8 గంటలకు, సాయంకాలం 6 గంటలకు ఆకు వేస్తే చాలును. పగటి పూట పురుగులకు పురుగులు లయయాకై ఎప్పుడు పైనపరుచబడిన పేపర్ షీట్ పేపర్ తీసివేయవలెను పురుగు పెరిగి పెంటలు వాటిని ఎట్టలలోనికి పురుగులను మార్చుటకు, ఆకులు కోయడం పని, పై పరమాత్రం పేపర్ షీట్ పేపర్ మాత్రం కప్పవలెను మూడవ పొర వదిలిన తరువాత పై రాగిపరుగు లేవో, తాలు రెండవ పొర వదిలిన్నప్పుడు వంటి పురుగు పనిగా పనికి రోజులు 3 లేక 4 సార్లు ఆకులేస్తే చాలును.

ఈ ఎద్దతిలను రైతులకు ఇచ్చుటకు కాక, పురుగులు ఆరోగ్యవంతంగా పెరుగుటయే గాక, దిగుబడి కూడా ఎక్కువ వస్తుంది

ఒక ఎకరానికి మల్బరీ తోటలో రైతు సంవత్సరానికి 1500 బండి 2500 వరకు లేయింగ్స్ పెంచవచ్చు ఇది 500 నుంచి 700 కిలో గ్రాములు ఎటు గూడు తయారుచేస్తాయి వీటిని సగటున కిలో ఒకటికి 25 రూపాయల చొప్పున 1,500 రూపాయలబండి 17,500 రూపాయలవరకు ఆదాయం వస్తుంది. పట్టు పురుగులు నాటినప్పటి నుంచి వ్యవసాయానికి పురుగులు పెంచడానికి, లేయింగ్స్‌కు (పరికరములు మినహాయించి) సుమారు 2,500 రూపాయలు ఖర్చు అవుతుంది నికరంగా పదివేల రూపాయల నుండి 15,000 రూపాయల వరకు ఆదాయం పొందవచ్చు చిత్తూరు జిల్లాలో 20,000 రూపాయల వరకు ఆదాయం వచ్చినవారు కూడా వున్నారు.

పట్టు పరిశ్రమను చేపట్టిన రైతు యిప్పటివరకు పట్టు గూళ్ళను కర్ణాటక రాష్ట్రంలోని కోలార్, శిద్దలఘట్ట చింతామణి, చిక్‌బళాపూర్ ప్రభుత్వ మార్కెట్లలో వ్యయప్రయాసలతో అమ్ముకొంటున్నారు జిల్లాలో పరిశ్రమ ఎక్కువగా విస్తరించక పోవడానికి కూడా ఒక కారణం ఈ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి 6 మాత్రాల పథకంక్రింద, అనావృష్టి నీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం క్రింద 50 శాతం సబ్సిడీ చొప్పున రీలింగ్ డివిజన్ సహకార సంస్థలకు, ఇతర వ్యక్తులకు సరఫరా చేస్తున్నది ఇప్పుడు 10 సిల్క్ రీలింగ్ యూనిట్లు పనిచేస్తున్నవి. జిల్లాలో పట్టు పరిశ్రమ చేసే కార్మికులు లేకుండటవల్లనే పనిచేసే రీలింగ్ రీలింగ్ శిక్షణ కేంద్రం పెట్టవలసి వచ్చింది. ఆరోగ్యవరం డెవలప్‌మెంట్ బ్లాకు పరిధిలో పట్టు పరిశ్రమ అభివృద్ధికి ముఖ్య కారణాలు పరిశీలించిన—కర్ణాటకరాష్ట్రానికిసమీపంలో వుండడం ఈ రాయలసీమ ప్రాంతం వెనుకబడి వున్నందువలననూ, వ్యవసాయం చిన్న చిన్న బావులపైననే ఆధారపడి యుండడం వలనను, మిగతా వాణిజ్య పంటలైన పొగాకు, పత్తికి అనుకూలాలు సరిగా లేనందువలనని తెలుస్తున్నది

ఈ కుటీర పరిశ్రమలో ముఖ్యంగా గమనించదగిన విషయాలు.

1 అతి తక్కువ పెట్టుబడితో శ్రీఘ్రకాలంలో ఎక్కువ ఆదాయం పొందడం.

2 నీటి ఎద్దడిగల ప్రాంతాలలో తక్కువ నీటి వినియోగంతో మల్బరీ తోటలను సాగుచేయడం.

3 ఈ పరిశ్రమవల్ల ఎక్కువ మందికి ఉపాధి కల్పించడం

రాయలసీమ జిల్లాలలో అతి వెనుకబడిన చిత్తూరు జిల్లా ఈ పరిశ్రమకు చాలా అనుకూలమైనది. 1969 సంవత్సరంలో ఈ జిల్లాలో 50 ఎకరాలలో మాత్రమే సాగు అయిన మల్బరీ తోటలు ఈనాడు 1700 ఎకరాలలో పెంచబడుతున్నవి ఈ సంవత్సరాంతానికి 3000ఎకరాలవేరకు మల్బరీ తోటల పెంపకం జరగగలదని అంచనా. ఈ కుటీర పరిశ్రమలు రెండు భాగములుగా విభజించవచ్చును (1) మల్బరీ తోటల సాగు, (2) పట్టు పురుగుల పెంపకం ఈ కుటీర పరిశ్రమను చేపట్టడానికి రైతుకు మెరకభూమి, విస్తారమైన నీటి వనరు కావాలి

భూమిని 4 లేక 5 సార్లు బాగా దున్ని ఒకటిన్నర అడుగుల దూరంలో సాళ్ళు తోలాలి. పొడుగాటి మల్బరీ పుల్లలు సంపాదించాలి. వీటిని ప్రభుత్వ సిల్కు ఫారములలో ఉచితంగా ఇస్తారు రైతుల తోటలలో నుంచి కూడా ఉచితంగా లభిస్తాయి ఈ పొడుగాటి మల్బరీ పుల్లలను 3 గణుపులు వుండే టట్లు చిన్నవిగా కత్తిరించుకోవాలి. ఈ చిన్న పుల్లలను గణుపులు పైకి వచ్చునట్లు సాళ్ళలో 4నుంచి6అంగుళ మన దూరంలోగి ఏటవాలుగా నాటాలి. 2 లేక 3 సార్లు 3 రోజుల కొకసారి నీరు కట్టాలి తరువాత భూమినిబట్టి వారం రోజులకొకసారి నీరు కట్టినచాలు. ఈ తరుణంలో ఎరువులు వేయనవసరంలేదు. వారం, పది రోజులలో గడ్డిపుల్లలు పచ్చని మొక్కలు పెరగడం ఆరంభిస్తాయి. కలుపు మొక్కలు పెరగకుండా తీసేస్తుండాలి. పుల్లలు నాటిన

# అప్పురూప కళా ప్రకియ

(పవ పేజీ తరువాయి)

చెల్లిస్తుంటారుఅంటే ఏమిటి అర్థం? అప్పటివరకు అసలు క్రింద — నోట్ మీద జమ ఎడదన్న మాటె గదా! అన్నాడు నారదుడు!

"వడ్డీ సక్రమంగా చెల్లిస్తుంటే— 'అసలు' నాకు అవసరమే లేదు! అన్నాడు కుబేరుడు!

నారదుడు తెల్లబోయాడు! యిదీ యుగ ధర్మమే కాబోలు నను కున్నాడు.

నిజమే సుమి! అనాడు కుబేరుడు చెప్పిన మాత్రమే యీనాటికీ అమలులో వుంది

ఖాతా మంచిదై — అనుకున్న ప్రకారం వడ్డీ చెల్లిస్తుంటే ఏ వడ్డీ వ్యాపారీ అసలు చెల్లించమని అడగనే అడగడు! అతనికి కావలసింది వడ్డీయే గదా! అదే అతని వ్యాపారం!

ఈ కథంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే — డబ్బులో అవసరం ఎంత వాడికైనా వస్తుంది అప్పు చేయడంలో తప్పులేదు అని మనవి చేయడానికే!

కాబట్టి — ఏ జంకూ బిడియమూ లేకుండా — దర్జాగా — రొమ్ము విరుచుకుని — ఎవరైనా అప్పు చేయవచ్చు!

అయితే — అప్పు ఎవడైనా చేయవచ్చు గాని — యిచ్చేవాడెవడు? అస్తి వున్నవాడికి చిక్కేలేదు. తనకా పెట్టుకుని ఏవడ్డీ వ్యాపారి లయినా— దణ్ణం పెట్టి అప్పిస్తాడు

మరి — అస్తి లేనివాడి సంగతి! అలడేగదా సామాన్యుడు! "కామన్ మాన్"! యిది సామాన్యుడి యుగం! అతని సమస్యలే మనం చర్చించవలసింది — పరిష్కరించ వలసింది మనా!

కాబట్టి — అస్తి లేనివాడు అప్పు చెయ్యడం ఎలాగ? — అది అంత తేలికగాదు, అందరికీ సాధ్యమయ్యేదీ గాదు! అందుకే దానిని 'కళ' అన్నారు!

ఎంతో ఒర్పు, శిక్షణతో అధ్యయనం చేసిన ఏ కొందరికో మాత్రమే సాధ్యమయ్యేది కళ!

అప్పు చేయడంలో తప్పులేదనీ, అప్పులు చేసే వాళ్లందరికీ తిరుపతి వెంకన్న ఆది పురుషుడనీ నిరూపణ అయింది గనక —

ఇక అప్పులూ, వాటిలో, జాతులూ, తరగతులూ, అప్పులు చేసే పద్ధతులూ పరిశీలిద్దాం!

చిన్న చిన్న చిల్లర అప్పులూ — చేబదుళ్లూ వగైరాలన్నీ జనతా క్లాస్‌లో వేద్దాం!

ఉప్పు, నిరవకాయలూ, చింతపండు, కందిపప్పు, కప్పు పంచదార, అరకప్పు కాఫీ పొడరూ — పక్కింటి వాళ్ల దగ్గర బదుళ్లు తీసుకోవడం వగైరాలన్నీ ఈ వర్గంలోకే వస్తాయి. పది పైసల నుంచి పది రూపాయల దాకా చేబదుళ్లు గూడ యిందులోనే చేర్చవచ్చు! ఇవన్నీ యిరుగు పొరుగులకూ — ముఖ్యంగా మహిళలకు సంబంధించినవి గనక, వీటి పరిశీలన, పరిశోధన మహిళలకే వది లేయడం న్యాయం!

పది రూపాయల నుంచి వంద రూపాయల దాకా ప్రోనోట్లు అవసరం లేకుండా చేసే చేబదుళ్లు మధ్య తరగతి — "మిడిల్ క్లాస్" —లో పారెయ్యొచ్చు!

వందనుంచీ వెయ్యిదాకా 'అప్పర్ మిడిల్ క్లాస్'.

వెయ్యిపైన లక్షకి లోపు 'లిటిల్ క్లాస్'!

లక్షకి పైనవి బి. పి క్లాస్! అయిందా?

పదినుంచి వందదాకా — అంటే మధ్యతరగతి చేబదుళ్ల గురించి పరిశీలిద్దాం!

ఈ అప్పులకోసం వెళ్లవాడు చిరిగిన చొక్కా, పెరిగిన గడ్డం, రేగినజుట్టు— నూనె గారుతున్న మొఖంతో వెళ్ల కూడదు

అలనాడు పేద కుచేలుడు చిరిగిన గుడ్డలతో — గుప్పెడు అటుకులు కొంగునముడివేసుకుపోతే, పిచ్చి మారాజు శ్రీకృష్ణ భగవానుడు గానక అనంతమైన ఐశ్వర్యం అడక్కుండానే యిచ్చి పంపారు

ఇది కలియుగం! ఇప్పుడు ఆ పప్పులేం ఉడకవు!

వెలుతూనే నీరసంగా నవుస్కరించి, కుర్చీలో కూలబడి, 'క్టమింగాలేమీకాకు శ్రమ యిస్తున్నాను! నాపని బొత్తిగా ఏమీ బాగులేదు. ఉద్యోగం మళ్లీ ఎక్కడా దొరకలేదు! పిల్లలకి స్కూళ్లు తెరిచారు. వాళ్ల జీతాలకి, పుస్తకాలకి చిల్లిగవ్వ చేతిలో లేదు. ఇంట్లో బియ్యం లేవు ఇంటివాడు అద్దెకి హడావుడి చేస్తున్నాడు" అని మొదలు పెడితే, యిది ఎలాగూ తెలిసిన వాడుగాడు! పెద్దలు సంపాయించిన ఆస్తి! స్నేహితుడి మీద ఛమ్మకంతో పెట్టుబడిపెట్టి భాగస్తుడుగా చేరాడు

ఇంత పెద్ద నష్టం వచ్చిందనగానే అమాంతం మంచం పట్టాడు గడ్డం పెంచాడు తిండి అసలే లేదు నీరసించాడు స్నానం లేదు. బట్టలు మార్చుకోడు. ఆ అవతారంతో ఒక రోజు ఆఫీసుకు వచ్చాడు

అతన్నిచూచి, మా వాడి ప్రాణాలు, ఎగిరిపోయినై!

"ఒరే! నాయనా! —ఈ అవతారంతో ఆఫీసుకు రావద్దురా! ఎవరైనా చూస్తే అప్పు పుట్టదు సైగా అప్పులవాళ్లు యిప్పుడే ఎగబడతారు" అని బ్రతిమాలితే ఆ పూట్లో నేలేకుండా— వాళ్ల పళ్లెటూరు పంపేశాడు.

పంపేంది మావాడు చేసేందేమిటో తెలుసా?

వెంటనే ఉన్న సొంత కారు అమ్మేసి ఆ డబ్బుతోకొత్త కారు 'యుస్‌స్టాల్ మెంట్స్' మీద కొన్నాడు. ఆఫీసు ఎయిర్ కండిషన్ చేయించాడు ఫర్నిచర్ మార్పించాడు అన్నీ యుస్‌స్టాల్ మెంట్స్ మీదనే!

వెంటనే పేపర్లో ఒక ప్రకటన తన ఫోటోతో సహా!

'ఫలానా వారు వ్యాపారం నిమిత్తం విదేశాలకు వెళ్లే సందర్భంగా మా శుభాకాంక్షలు' అని నలుగురు మిత్రుల పత్రికా ప్రకటన!

విమానాశ్రయంలో పెద్ద వీడ్కోలు!

వెళ్లాడు! ఎక్కడికి? విదేశాలకి గాదు పాడుగాదు! ఎక్కడికి ఉత్తర హిందూస్థానంలో — మధ్యలో దిగాడు! పది పది హేను రోజులున్నాడు!